క్లుప్తంగా

ఘనంగా మల్లేలమ్మ జాతర

ప్రొద్దుటూరు : మల్లేలమ్మ ఆలయ 37వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఘనంగా జాతర మహోత్సవం నిర్వహించారు. స్థానిక మేదర వీధి నుంచి బోనాలను భక్తులు తలపై పెట్టుకుని మేళతాళాలతో ఊరేగింపుగా కొర్రపాడు రోడ్డులోని మల్లేలమ్మ ఆలయం వద్దకు తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ ఉత్సవంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పాల్గొన్నారు. ఆయన ఆలయంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి బోనాలను సమర్పించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, 11వ వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, కౌన్సిలర్లు, మేదర మహేంద్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పత్తూరు ఆలయానికి విరాళం

ఖాజీపేట : పత్తూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి రూ.2 లక్షల విరాళం ప్రకటించారు. అందులో భాగంగా మంగళవారం మైదుకూరు నియోజకవర్గ సమన్వయ కర్త శెట్టిపల్లి నాగిరెడ్డి ఆలయ నిర్మాణ కర్తలకు రూ.2 లక్షల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాముడు, ఆలయ కమిటీ సభ్యులు అన్నప్ప చిన్నబ్బి, నల్లగొండు వీరయ్య, బాలినేని గంగయ్య, సారే పిచ్చినాయుడు, గోనే శ్రీను, ముత్తూరు చిన్న వెంకట సుబ్బయ్య, దేవరాజు, సంజీవరాయుడుతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

చాపాడు : మండలంలోని కుచ్చుపాప గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ ఓబులేసు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 వరకూ గ్రామ పరిధిలోని ప్రజలందరికీ వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు.

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

ప్రొద్దుటూరు : ఏపీ రాష్ట్ర మాలమహానాడు (విజయశేఖర్ వర్గం) 12వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా అధ్యక్షుడు జేష్టాది భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొత్తమాసు రాబర్ట్, పందిటి శ్రీనివాసులు, ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షుడు ఆకుమల పురుషోత్తం, మండల అధ్యక్షుడు జేష్టాది పవన్, సుధాకర్, రాము, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా భాస్కర్

అట్లూరు : రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా గాలిశెట్టి భాస్కర్, జిల్లా కోశాధికారిగా పోలు రామ్మోహన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు నల్లిపోగు నాగేశం, కొమ్మాది ఈశ్వరయ్య తెలిపారు. మంగళవారం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు.


ఆ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

పోరుమామిళ్ల: పది, ఇంటర్ పరీక్ష ఫీజులు అధికంగా వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని విద్యాసంస్థల యాజమాన్యం ప్రభుత్వం నిర్ణయించిన దానికన్నా అధికంగా వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే విచారించి చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విజయభాస్కర్, గురుమోహన్ పాల్గొన్నారు.

టార్పాలిన్ పట్టలు మంజూరు

గోపవరం : రైతు మహిళా ఉత్పత్తిదారుల సంఘం సభ్యులకు మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో టార్పాలిన్ పట్టలు పంపిణీ చేశారు. మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ ఆదేశాల మేరకు చేయూత డీపీఎం బైరెడ్డి సుబ్బారెడ్డి, ఏపీఎం శివప్రసాద్ చేతులమీదుగా 40 మంది మహిళా సభ్యులకు తార్పాల్ పట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించి అవసరమైన పరికాలన్నీ రైతు మహిళా ఉత్పత్తిదారుల సంఘం సభ్యులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్‌పీఓ టి.సి.సుదర్శన్, అకౌంటెంట్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

దుస్తుల అందజేత



దుస్తులు అందుకున్న విద్యార్థులతో సంస్థ ప్రతినిధులు

బద్వేలు అర్బన్ : పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఆర్సీఎం ప్రాథమిక, ఉన్నత పాఠశాల, నందిపల్లెలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో చదువుతున్న 338 మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, తోమాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు ఎల్.ప్రసాద్‌రెడ్డి, జీ.శ్రీకాంత్‌రెడ్డిలు క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్‌లు రెవ. ఫాదర్ బాలరాజు, రెవ. ఫాదర్ సునీల్, సిస్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం.. వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

- పలు ప్రాంతాల్లో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహణ
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఆవశ్యకతను వివరించిన ప్రజాప్రతినిధులు
- ప్రజల నుంచి విశేష స్పందన



ప్రొద్దుటూరు : సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు, నాయకులు

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు క్లస్టర్ పరిధిలోని ప్రొద్దుటూరు, బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల్లో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకతలను ప్రజాప్రతినిధులు, నాయకులు వివరించారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్ వై.జయంతి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టిబాబు, కోనేటి సునంద, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్‌పీసీఏ మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, వైఎస్సార్‌సీపీ వార్డు నాయకులు పంగా సురేష్, ఎమ్మార్పీఎస్ సుధాకర్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ప్రోత్సాహకం

అమృతానగర్‌కు చెందిన హౌసింగ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి రూ.3 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, ఎంపీడీఓ కుళ్లాయమ్మ, కౌన్సిలర్ పిట్టా బాలాజీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల మేలు కోరే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

ఖాజీపేట : ప్రజలకు సంక్షేమం పేరుతో ఆర్థిక పరిస్థితిని మెరుగు పరిచేందుకు కృషి చేసిన ప్రభుత్వంను ఆశీర్వదించండి అని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కోరారు. ఖాజీపేట మండలంలో అప్పనపల్లె, పత్తూరు పంచాయతీల్లో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం పత్తూరు గ్రామంలో ఈ రాష్ట్రానికి సీఎం జగన్ ఎందుకు అవసరం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, ఎంపీటీసీ రాముడు, సర్పంచ్ గడ్డం రేణుక, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

బద్వేలు అర్బన్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పూసలవాడ సచివాలయం ఆవరణలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర్‌రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లాబకాష్, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, ఆయా వార్డుల కౌన్సిలర్లు రెడ్డెమ్మ, వెంకటసుబ్బమ్మ, వెంకటకృష్ణ, ఓబుల్‌రెడ్డి, మౌలాలి, రజనీకాంత్, నాగేశ్వర్‌రావు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

రాజుపాళెం : గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి సీఎం జగన్ మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గుద్దేటి రాజారాంరెడ్డి తెలిపారు. ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మండలంలోని కూలూరు గ్రామంలో నిర్వహించారు. ఎంపీపీ సలోమి, రెండవ వైస్ ఎంపీపీ సుబ్బరత్నమ్మ, సర్పంచ్ శ్రీధర్, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, సచివాలయాల కన్వీనర్ వెలవలి శేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ జ్ఞానానందం, ఈఓపీఆర్డీ షాకీర్ ఆలీఖాన్, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య పాల్గొన్నారు.

జగనన్న చేసిన మంచిని ప్రజలకు తెలియజేయాలి

చాపాడు: జగనన్న చేసిన మంచిని ప్రజలకు తెలియజేయాలని మండల అధ్యక్షులు తెలిదేల లక్షుమయ్య పేర్కొన్నారు. మండలంలోని చిన్నగురువళూరు గ్రామ సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, సర్పంచ్‌లు వెంకటసుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజారెడ్డి, వీరారెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులను నిలదీయండి

మైదుకూరు : వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు ఇళ్ల వద్దకు వచ్చే టీడీపీ నాయకులను ఏం మేలు చేశారో చెప్పండని నిలదీయాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి తెలిపారు. మైదుకూరు మండలం నంద్యాలంపేట-2 సచివాలయం వద్ద ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఏవీ రమణారెడ్డి, ఈఓపీఆర్డీ సుధాకర్‌పాల్గొన్నారు. సచివాలయం పరిధిలోని వరదాయపల్లె ఎస్సీ కాలనీ వద్ద వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను నాగిరెడ్డి ఎగురవేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్నూరు ఓబయ్య, ఎంపీపీ థామస్, స్థానిక నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, మండల కోఆప్షన్ సభ్యుడు ఇంతియాజ్‌ఖాన్, వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్ బండి నాగేంద్రప్రసాద్, మండల అధ్యక్షుడు గల్లా నరసింహారెడ్డి, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇడగొట్టు శేషు, వనిపెంట ఎంపీడీసీ ఇర్షాద్ పాల్గొన్నారు.

● మున్సిపాలిటీలోని సీతారామంజనేయనగర్‌లో 11వ సచివాలయం వద్ద ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మున్సిపల్ కమిషనర్ వై.రంగస్వామి, మేనేజర్ పరమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేశారు.

జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి

కలసపాడు (కాశినాయన) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని జేసీఎస్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి పేర్కొన్నారు. కాశినాయన మండలంలోని సావిశెట్టిపల్లె గ్రామ సచివాలయంలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును, వైఎస్సార్‌సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మురుకూటి క్రిష్టారెడ్డి, ఎలిచర్ల నరసింహారెడ్డి, మురుకూటిచెన్నారెడ్డి, నాగసుబ్బారెడ్డి, రమణారెడ్డి, చెన్నకేశవరెడ్డి, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మళ్లీ గెలిపించుకుందాం

బద్వేలు అర్బన్ : పేదల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చిన్నసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డిలు పేర్కొన్నారు. వనంపుల పంచాయతీలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పద్మ, వేణుగోపాల్, ఓబులేసు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే జగన్ రావాలి

కలసపాడు : సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు ఏపీకి జగన్ కావాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సగిలిసుదర్శన్ పేర్కొన్నారు. మండలంలోని మహానందిపల్లెలో గ్రామ సచివాలయంలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, చిత్తారాజశేఖర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, నారాయణయాదవ్, దేవసానిశ్రీనివాసులరెడ్డి, పుల్లారెడ్డి, గోవిందరెడ్డి, తిరుమలరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఈఓపీఆర్డీ మురారి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేద్దాం

దువ్వూరు : అహర్నిశలు ప్రజల సంక్షేమం కోరే మన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కృష్ణంపల్లె సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, మండల సచివాలయాల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, ఎంపీటీసీ హిమాంబీ, సర్పంచ్ మేరువ నాగులు, జేసీఎస్ కన్వీనర్ ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

అందరికీ న్యాయం జరగాలంటే..

పోరుమామిళ్ల : అన్ని వర్గాల వారికి న్యాయం జరగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ వైయస్ జగన్ రావాల్సిందేనని జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సియం బాష, రాజశేఖర్, పేర్కొన్నారు. పోరుమామిళ్ళ సచివాలయం-1 వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్‌బాష, సచివాలయాల కన్వీనర్ కె. రమణారెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ అల్లా, ఎంపీటీసీ ఇస్మాక్, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవికుమార్, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు, ఎంపీడీఓ వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందాలంటే..

బ్రహ్మంగారిమఠం : ప్రతి నిరుపేదకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ ఉండాలని ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని సోమిరెడ్డిపల్లె 3 సచివాలయంలో జరిగిన ఏపీకి మళ్లీ జగన్‌నే ఎందుకు కావాలి అనేకార్యక్రమం నిర్వహించారు. పార్టీ కన్వీనర్ మేకల రత్నకుమార్ యాదవ్, సింగల్‌విండో అధ్యక్షుడు సుబ్బారెడ్డి, వైస్సార్ సీపీ నాయకుడు మణ్యం శంకర్‌రెడ్డి, జోగయ్య, పాలరామిరెడ్డి, దుగ్గిరెడ్డి, ఎంపిటీసీలు పోలు అంకిరెడ్డి, మనోహరాచారి, ఎంపిడీఓ వెంగమునిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలి

ప్రొద్దుటూరు : గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని మూడో సచివాలయంలో జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీఎస్ మండల కన్వీనర్ ఓబయ్య యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, సచివాలయ కన్వీనర్ సుధాకర్, కుమార్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల రమణ, కంభం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మైదుకూరు : వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న శెట్టిపల్లె నాగిరెడ్డి



బ్రహ్మంగారిమఠం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



రాజుపాళెం :వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



చాపాడు: అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



కాశినాయన మండలంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు



దువ్వూరు : వలంటీర్లకు మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ జయచంద్రారెడ్డి

సామాజిక విప్లవమూర్తి జ్యోతిరావుపూలే

బద్వేలు అర్బన్ : సమాజంలో మార్పు కోసం కృషి చేసిన సామాజిక విప్లవమూర్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకుని పూలే ఆశయ సాధన సమితి చైర్మన్ బి.గురుమూర్తి, ఉత్సవ కమిటీ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్ వై.గోపాలస్వామిల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సిద్ధవటం రోడ్డులోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారుశీనయ్య, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్‌రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, వైవీయూ పాలక మండలి సభ్యులు కొండపల్లిచిన్నసుబ్బారావు, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్‌కుమార్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణయాదవ్, కౌన్సిలర్లు దుద్దుకూరు సత్యం, రజనీకాంత్, రెడ్డెయ్య, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నారాయణ, ఆవాజ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సత్తార్, అన్వర్‌బాష తదితరులు పాల్గొన్నారు.



బద్వేలు అర్బన్ : పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

గొప్ప సంఘ సంస్కర్త

ప్రొద్దుటూరు : గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక మైదుకూరు రోడ్డులోని పూలే విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాల సాధనకోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, బీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు చౌడం రవిచంద్ర, ఉప్పర మురళి, పద్మశాలీయ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు అగ్గారపు శ్రీనివాసులు, కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్‌పీసీఏ మెంబర్ కాకర్ల నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల అధ్యక్షులు ఓబుళరెడ్డి, రాజారాంరెడ్డి, కోఆప్షన్‌సభ్యుడు మల్లికార్జున ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు శౌరి సుభాష్, శివకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ పట్టణాధ్యక్షుడు వంకదారి నరేంద్రరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా టౌన్ ప్రెసిడెంట్ మోహన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నాయకులు పరమేశ్వరరావు, సుధాకర్ రాజు, చలపతిరావు, శివనాగిరెడ్డి, నరసింహప్రకాశ్ పాల్గొన్నారు.

● స్థానిక వేద వ్యాస డిగ్రీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, నాయకులు పీటర్, టోని, ప్రేమ్, అక్షర, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి


ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక మైదుకూరు రోడ్డులోని మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణయ్య యాదవ్, జిల్లా కన్వీనర్ మాదాసు మురళీ, జిల్లా గౌరవాధ్యక్షుడు సుబ్బరామయ్యయాదవ్, ఉపాధ్యక్షుడు దేవానంద్, నియోజకవర్గ అధ్యక్షుడు పాణ్యం సుబ్బరాయుడు, నాయకులు ప్రతాప్, సుబ్బరాయుడు, వెంకటేష్, మల్లిఖార్జున, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయం

బద్వేలు అర్బన్ : అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో గల మహబూబ్‌నగర్, మండలంలోని రాజుపాలెం పంచాయతీలో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వార్డులోని, గ్రామంలోని ప్రతి గడపను సందర్శించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఏ ఒక్క సంక్షేమ పథకంలో కోత విధించకుండా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనాదస్తగిరి, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్‌రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఉమర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాశ్రీరాములు, ఆయా వార్డుల కౌన్సిలర్లు ఓబుల్‌రెడ్డి, దుద్దుకూరు సత్యం, నాగేశ్వర్‌రావు, చెన్నకృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, షంషీర్, నూరుల్లా, జమాల్‌వలి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బుట్టినరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు రమాదేవి, వెంకటసుబ్బారెడ్డి, గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రమణారెడ్డి, చిదానందంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, ఎంపీడీఓ నూర్జహాన్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు

ప్రొద్దుటూరు క్రైం : టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పవర్‌గ్రిడ్ ప్రొద్దుటూరు సీపీఓ సీ వెంకన్న, ఏఈ బీ నరేష్ కుమార్ సహకారంతో 352 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. జిల్లా ఆస్పత్రిలోని టీబీ యూనిట్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జమ్మలమడుగు డివిజన్ ఇన్‌చార్జి డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి, డాక్టర్ నజీర్, డాక్టర్ మార్టిన్‌లు కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే టీబీని గుర్తించి చికిత్స పొందుతూ మంచి పౌష్టికాహారం తీసుకుంటే టీబీ వ్యాధిని నిర్మూలించవచ్చని తెలిపారు. కామనూరు, కల్లూరు, రాజుపాళెం పీహెచ్‌సీలలో క్షయ వ్యాధి మందులు వాడుతున్న 352 మందికి ఫుడ్ గ్రీన్స్ పౌష్టికాహారం కిట్లను ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు టీబీ యూనిట్ సూపర్‌వైజర్ బీ రాజరత్నం, కామనూరు, కల్లూరు, రాజుపాళెం పీహెచ్‌సీల సూపర్‌వైజర్లు బీఏ వరప్రసాద్, మాధవరెడ్డి, లక్ష్మీనారాయణ, యస్‌టీయస్ షేక్ హుస్సేన్‌బాషా, గురుప్రసాద్, సిద్దారెడ్డి, ఎల్‌టీ విజయ్, ఎఫ్‌సీ చంద్ర, ఫౌజియా పాల్గొన్నారు.



పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్న అధికారులు

పథకాలు వద్దని చెప్పే దమ్ము మీకుందా?

- ఎన్నికల ప్రచార అంశంగా నీ మాటలనే తీసుకు పోతాం
- పుట్టా వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఖాజీపేట : సంక్షేమ ఫలాల రూపంలో నిధులను ప్రజలకు పప్పులు, బెల్లంలా పంచుతున్నారని టీడీపీ చెప్పడం హాస్యాస్పదమని, సంక్షేమ పథకాలు వద్దని ప్రజలకు బహిరంగంగా చెప్పే దమ్ము మీకుందా అని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్‌ను ప్రశ్నించారు. ఖాజీపేట ఎంపీడీఓ కార్యాలయంలోని ఎంపీపీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సంక్షేమ ఫలాలు వృథా అని టీడీపీ తరపున చంద్రబాబు చెబుతారా లేక లోకేష్‌తో చెప్పిస్తారా చెప్పాలని అన్నారు. ఖాజీపేట -2 సచివాలయానికి 36 కోట్ల నిధులు వృథా అని పుట్టా చెబుతున్నారు, వచ్చే ఎన్నికల్లో సంక్షేమం వద్దని చెబుతున్న వ్యక్తికి ఓటు వేస్తారా లేక మీ సంక్షేమం కోరిన వ్యక్తులకు ఓటు వేస్తారా అని ప్రజలను అడుగుతాం అని అన్నారు. నియోజకవర్గంలో 80 వేల ఇళ్లు తిరిగి, ఆయా కుటుంబాలతో మాట్లాడానని అన్నారు. వారందరూ సంక్షేమ పథకాల పట్ల సంతృప్తి చెందుతున్నారని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని వాగ్దానాలను సీఎం జగన్ చేసి నిలబెట్టుకున్నారని అన్నారు. కానీ చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశారని అన్నారు. ఈ విషయం ప్రజలందరూ గుర్తించారని అన్నారు.

టీడీపీ దివాలా కోరుతనానికి నిదర్శనం

తెలుగుదేశం పార్టీలో ఉన్న లోకేష్ పవన్‌కల్యాణ్ నాయకత్వం బలపరచాలని చెప్పడం టీడీపీ దివాలా కోరుతనానికి నిదర్శం అన్నారు. 40 సంవత్సరాల పార్టీ నేడు సొంతంగా పోటీ చేసే ధైర్యం లేదన్నారు. ఇతరుల మద్దతు లేకపోతే పోటీకి నిలబడ లేని పరిస్థితుల్లో ఉందని అన్నారు. అంటే ఆ పార్టీకి ప్రజల మద్దతు ఎంత ఉందో, ఎంత దయనీయమైన స్థితిలో ఉందో తెలుస్తోందని అన్నారు.

మేం చేసిన సంక్షేమంతోనే ప్రజల వద్దకు వెళతాం

సీఎం జగన్ పాలనలో ఒక్క పైసా అవినీతి లేకుండా అర్హత కల్గిన ప్రజలకు సంక్షేమం అందించారని తెలిపారు. మేం చేసిన సంక్షేమ పనులను ప్రజలకు వివరించి ప్రజల మద్దతు కోరుతున్నాం అన్నారు. ప్రజలకు మేలు చేసి ఉంటేనే ఓటు వేయాలని ధైర్యంగా అడుగుతున్నాం అన్నారు. ప్రజలకు మేం చేసిన మేలు కరపత్రాల ద్వారా వారికి ఇచ్చి ఓటు వేయాలని అడుగుతున్నాం అన్నారు. ప్రజలు మేలు కోరిన వ్యక్తులకు అండగా ఉంటారని అన్నారు.

950 కోట్ల అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయండి

మైదుకూరు నియోజకవర్గానికి రూ.950 కోట్లు ఖర్చు చేసినట్లు టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ చెప్పడం హాస్యాస్పదం అని జిల్లా కోఆప్షన్ సభ్యుడు కరీముల్లా అన్నారు. నిజంగా 950 కోట్లు ఖర్చు చేసి ఉంటే ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని, లేకపోతే శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపలి నాగిరెడ్డి, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్‌నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుఖ ప్రసవాలను ప్రోత్సహించాలి

ప్రొద్దుటూరు క్రైం : జిల్లా ఆస్పత్రిలో సుఖ ప్రసవాలను ప్రోత్సహించాలని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్‌బాబు తెలిపారు. జిల్లా ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం సుఖప్రసవాలపై మిడ్‌వైఫ్స్‌తో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుఖ ప్రసవాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జిల్లా ఆస్పత్రుల్లో మిడ్‌వైఫరీ సేవలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఇక్కడి జిల్లా ఆస్పత్రిలో ప్రతి నెలా సుఖ ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ సీనా వీడియో ప్రొజెక్టర్ ద్వారా సుఖ ప్రసవం కోసం పాటించాల్సిన నియమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవాణి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాణమ్మ, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ ఆనంద్‌బాబు

నేడు మండల సర్వసభ్య సమావేశం

కలసపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10-30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహబూబ్‌బీ తెలిపారు.